ఎక్స్‌రే కళ్లు

సీతాయి నవ్వు చూసి చూసి రాఘవులకి ఉక్రోషమే వచ్చింది.

"ఎంత బాగుంటదే సీతీ, సిగ్గులేని నవ్వూ [illegible]!"

మాటల్లో సీతాయేనా తక్కువ తిన్నదీ? నవ్వుతూనే అప్పజెప్పింది.

"ఎంత బాగుందిరా, ఖంగా? మూర జడే ముక్కూ, ముక్కునిండా కోపమూ, [illegible]!"

"నవ్వే యిరగపోతూంది. మూస్తావా, మూతిరిపి చేతిలో పెట్టమన్నావా?"

సీతాయి ఊరుకోలేదు. సెలయేటి గలగలా, అందులో రాత్రివేళ ప్రతిఫలించే నక్షత్రాల మిలమిలా వికసిస్తున్నట్లు అలా నవ్వుతూనే ఉంది.

"నవ్వే టనుకుంటే అనుకో. జరిగిందే ముష్త్రం? దాని మీద ఆగిపోతున్న నీ ముగం చూస్తుంటే కడుపుబ్బిపోతోంది అనుకో" అన్నది. తుంపర పడినట్లు, చక్కని పువ్వులు రాలినట్టు సీతాయి మరొక్కసారి నవ్వింది. ఎండలో తారుతోడు మెరిసినట్టు ఆ నవ్వు వెన్నెల్లో ఆమె పల్లని బుగ్గలు మిలమిలా మెరిశాయి. ఇక నవ్వలేక యిక కళ్లలో నీళ్లుపడింది. ఆయాసం వచ్చింది. దగ్గుకి లంకించుకుంది.

"భేష్ పెంకినాయాలా, సరిలే యినవు. డాటరు యిలా దగ్గమాకిదన్నాడా? నీకేటన్నా రోగమొస్తే నే ఎలా చచ్చేది చెప్పూ?"

అబలసుధ

స్త్రీ కుసుమ వ్యాధులు, అకాల బహిష్టు, ఋతుబద్ధము, ఋతుశూల, నడుమునొప్పులు, తలనొప్పి, గుండెదడ, కాళ్లు లాగుట, మనస్తిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ పోగొట్టును.

సీసా రు. 3/- వి. పి. రు. 1/-

ఇండియన్ మెడికల్ [illegible]

లక్ష్మి టాకీసు రోడ్డు - విజయవాడ-2.

రాఘవులి కళ్లలో విచారం మెదిలింది. సీతాయి తన దగ్గరున్నంతకాలం తన కేమీ చ్చిపా కుశలం ఫరవాలేదు. దాన్ని చేసుకున్న ముహూర్తం అలాంటిది. దాని అందం అలాంటిది. అన్నిటినీ మించి దాని మనసు అలాంటిది.

అయిదు నిముషాలు మైమిస్తే చాలు. పెంటకుప్పలాంటి గుడిసె తాజమహలు చెయ్యగలదు. క్షణమాత్రం సమయముంటే చాలు. మండిపోతున్న మనస్సులో మధుర మకరందాలు చిలకరించగలదు. దాని తెలివితేటలు అలాంటివి. 'ఇది లేకపోతే నే నేమైపోతానూ?' అని వాడు రోజుకు వందసార్లైనా అనుకుంటాడు. అసలు అదే అలాంటిది.

ఆ సరాల రామకృష్ణారావు

దానిది పూర్తిగా ఎదిగిన శరీరం. పూర్తిగా వికసించిన సౌందర్యం. రోగాలూ, బాధలూ దానికి ఆమడ దూరంలో ఉంటాయి. అంత ఆరోగ్యంగా ఉన్న సీతాయి ఒనాటి సాయంకాలం 'ఖంగు, ఖంగు' మని దగ్గడం ప్రారంభించింది. రెండురోజులైనా దాని దగ్గు తగ్గలేదు. ధర్మాసుపత్రికి తీసికెళ్లాడు. ఆ మందుతో దానికి దగ్గు ఎక్కువైపోయింది.

"ఇదేటోలమ్మ, యీ మాయముండా రోగం?"

"పోనీ డాటరు సెలపతి దగ్గిరికి తీసికెళ్లనేటి?"

"ఒల్లకుండూ. అదే పోద్ది"

ఊరుకుంటే మాత్రం అది పోలేదు, డాక్టరు చలపతిదగ్గిరకి తీసికెళ్ళక తప్పనూ లేదు!

"ఎప్పుడొస్తుందేం దగ్గు?"

"రాత్రిపూట ఎక్కువ బాబూ! మా బాద పడిపోతోంది. మంచి మందియ్యండి దొరా."

"ఇలా ఎన్నాళ్లనుంచీ?"

"ఎక్కడ యిరవై ముప్పై రోజులయి పోనాది బాబుగారూ."

డాక్టరు ఆలోచించాడు. సీతాయిని పరీక్ష చేశాడు.

"పైకేం కనిపించదు మరి. ఇదిగో యీ మాత్ర లిస్తున్నాను. వారం రోజుల్లో మళ్లీ రండి."

వారం రోజులకికూడా సీతాయి దగ్గు తగ్గలేదు.

"ఇలా ఎక్కువరోజులు ఉంచడం మంచిదికాదు. దగ్గు ఎక్కువై ముదిరిపోతే మనవల్లగాదు. ఊళ్లో క్షయకేసులు ఎక్కువగా ఉన్నాయి. వెంటనే నీ భార్యని విశాఖపట్నం తీసికెళ్లి ఎక్స్‌రే తీయించు" అన్నాడు డాక్టరు. ఆరాత్రి రాఘవులికి నిద్రపట్టలేదు. సీతాయి మాత్రం నిద్రపోతోంది. అది కలక్టరుగారింట్లో అంట్లూ చెంబులూ తోముతుంది. బోలెడంత పని చేస్తుంది. ఒళ్లు అలిసి ఉంటుందేమో అదిక రాత్రి మనలోకంలో ఉండదు.

నిద్రపోతున్న సీతాయి బుగ్గమీద ముద్దు పెట్టుకున్నాడు రాఘవులు. అతని కళ్లమ్మట గిర్రున నీరు తిరిగింది. ఎదురింటి సోమన్న ఏమయ్యాడు? క్షయ పట్టుకుందన్నారు. పిడుగులాంటి మనిషయితేమాత్రం? రోగం పీల్చేసింది. రక్తం కక్కుకు చచ్చిపోయాడు. తన సీతాయి? ఈ వెర్రిది లేకపోతే తనేం కాను? తనకి సైకిలుషాపులో ఉద్యోగం. దొరికినాడు రూపాయీ అర్ధా దొరుకుతుంది. లేనినాడు లేదు. ఉన్నా లేకపోయినా నిండుకుండలాంటి మనిషి సీతాయి. ఎక్కడ్నించి తెచ్చిపెట్టేదో, ఎలా పెట్టేదో కూడులోకి పప్పుపులుసూ, వండుకుందికి వొంజరాలూ లేని రోజే లేదు! అలాంటిది దీన్ని విశాఖపట్నం ఎలా తీసికెళ్ళడం? ఫొటోలు అవీ ఎలా ఎత్తించడం?

తెగిపోయిన మంచిముత్యాలహారంలా, చల్లగాలికి రాలే పారిజాతపువ్వులా సీతాయి మళ్ళీ నవ్వింది. ఈసారి రాఘవులికి కోపం ఆగలేదు.

"ఒసే, యీసారి నువ్వు పళ్లు యికిలించావా, నే న్నిన్నిలా ఎత్తి ఏట్లో యిసిరెయ్యకపోతే అడుగు."

"అబ్బోసి అబ్బోసి అంతపాటోడివే! కాస్త ఆలస్యమయితే రాములోరు సీతమ్మని ఎతికినట్టు ఎతకడమేగాని!" రాఘవులి కోపం యీ మాటతో విరిగిపోయింది. వాడు రాజీకి దిగక తప్పలేదు. రెండు చేతులతోనూ దాని భుజాల్ని పట్టుకుని ఇల

వంటౌన తనవైపు తిప్పుకుని అన్నాడు.

"సూడోసీ సీతాయ్! పొద్దుటనగా వన్లోకిపోయావ్! మజ్జాన్నమయినా రాలేదు. కొట్లో పనుండిమటి నాన్రాలేకపోయా. యింతసేపూ ఏటయిపోనావ్? సెప్పేహే"

"ఈపొద్దు లెగిసి ఏరిమొగం సూశానో గాని బలే యిసిత్రం జరిగిపోనాద్రా మావా! సా...లా యిసిత్రం!" సీతాయి తలా కళ్లూ తిప్పుతూ చెప్పింది.

"ఏటే అదీ? సెబావా, సెప్పవా?"

"సెప్తా యిను మరీ!"

చల్లని ఏటగాలి వీస్తోంది. సన్నగా వెన్నెల పడుతోంది. ఆ నిశిలో - ఆ యిసకలో మావవళ్లో తలపెట్టుకుని పడుకుని - చందమామను చూస్తూ - సీతాయి జరిగినదంతా చక్కని కథలా చెప్పింది.

* * *

కలక్టరు కనకరాజు గారి చిన్నబ్బాయి సాధారణంగా విశేషణంలేంది వాక్యం వాడడు. వాడు దీపావళికని పిల్లలతో వచ్చిన చిన్నక్కతో అన్నాడు:

"ఈవిడెవరే? అమ్మ నెయ్యి కోలి పిస్తుందేసోల, ఆసోలలా మూతీయావిడాను?" ఆమాటకి చిన్నక్కా, అప్పుడే గదులు తుడుస్తున్న సీతాయీ నవ్వుకున్నారు.

"తప్పు తమ్ముడూ! ఆవిడ మన కుటుంబాన్ని చిన్నప్పట్నుంచీ..."

"ఓహో నరహరిగారి తాలూకా? నాన్న చెప్పేవారూ?"

ఎవరయినా తన్ని తను పొగుడుకుంటూంటే కనకరాజు గారు అనేవారు.

"మామిత్రుడున్నాడులే నరహరి అని! ఇలా అనేవాడు 'ఎందుకూ పనికిరాని కొందరు వెర్రి వెధవలు నాలాంటి బాగా చదువుకున్న వాణ్ణి చూసి ఓర్వలేక ఆత్మస్తుతీ పరనిందా అని నాకు పేర్లుకూడ పెడుతున్నారు. బాగుందా?'" ఆ నరహరిగారు రానేవచ్చారు. కనకరాజు గారితో మాట్లాడుతున్నారు. వచ్చిన ఆవిడ ఆయనభార్య. సుభద్రమ్మ. ఇద్దరూ ఏదో పెళ్ళికి వెడుతూ యిలా దిగేరుట. చిన్నక్క తమ్ముణ్ణి పిలిచి నవ్వుతూ చెప్పింది:

"విన్నావా తమ్ముడూ, ఆవిడ యిక్కడ తలంటుట!"

"బాగుంది, ఓ మంగలాణ్ణికూడా పిల్చుకొస్తాను, ఆయనగాని క్షవరం చేయించుకుంటాడేమో!" అమ్మ యీమాటలు విని కోప్పడింది:

"పోనిద్దూ ఒరే, మీ కాలంలో అలాగే చేద్దురుగాని' ఎప్పుడెవనగా నీళ్లోసుకుందో చనువుకొద్దీ అడిగింది"

"ఎప్పుడవనగా విందో సలుగుపాటకూడా పాడితే సరి!" అమ్మ, చిన్నక్కవైపు చుర



సర్పాకృతిలో పొట్లకాయ

(తాడేపల్లి, ఎ. పి. ఎమ్ బి. హెచ్. స్కూలు తోటలో కాసిన పొట్లకాయ)

చుర మాస్తూ వెళ్ళిపోయింది. అక్కా తమ్ముడూ నవ్వుకున్నారు.

అరగంట గడిచింది. వీధిలో కనకరాజు గారూ, నరహరీ కబుర్లు చెప్పుకుంటున్నారు. చిన్నక్క పిల్లలిద్దరూ అంతసేపూ వీధిలో ఆడుకుని అప్పుడే యింట్లోకి వచ్చేరు. రాగానే చిన్నక్క 'బంతేదిరా?' అని అడిగింది. పిల్లలిద్దరూ ఒహారి మొహాలు ఒకరు చూసుకున్నారు. ఏదీ బంతి? ఎక్కడ పోయిందో!

"మా పిల్లలయితేనా? హు! ఇలా చేస్తో చిల్లిగవ్వ పారెయ్యరు" అని నరహరిగారు యింకా ఏదో చెప్పబోతూనే ఉన్నారు. లోపల్నుంచి పిలుపు వచ్చింది.

"ఏమండోయ్, నా చేతి వజ్రపు ఉంగరం పోయినట్టుంది!" అంది సుభద్రమ్మ వణుకుతూ. ఎలా పోయింది? ఎక్కడ పోయింది? ఎలా ఉంటుంది? ఎంత ఖరీదుది? క్షణంలో అందరూ అక్కడ చేరి అడిగిన ప్రశ్నలు యివి.

అప్పటికి పదేళ్ల క్రితం నరహరిగారు మెద్రాసులో కొన్న మేలిమిరకం వజ్రంట అది. ప్రస్తుతం దచ్చు నాలుగువందలు ఉంటుందట. సుభద్రమ్మగారు తలంటుకు ముందు అన్ని వస్తువులూ తీసి బాల్చీలో

కొత్త సీరియల్ నవల

"అపస్వరాలు"

రచయిత: 'శారద'

'మంచి - చెడూ' నవలద్వారా మా పాఠకులకు పరిచితులైన శ్రీ 'శారద' గారి కొత్తనవల "అపస్వరాలు" త్వరలో ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా ప్రచురించగలమని తెలపడానికి ఆనందిస్తున్నాము.

జేబు దొంగతనాలు, కాటన్ మార్కెట్లు, దుష్టవ్యాపారం, నిరుద్యోగం, దారిద్ర్యం, ధనలోభం, వంచన, నిరర్థక సంప్రదాయాలు, ఎలెక్షన్లు, కృత్రిమ రాజకీయాలతో నేటి మన సమాజజీవనం అడుగడుగునా అపస్వరాలు పలుకుతోంది. ఇట్టి మన సమాజాన్ని వాస్తవికంగా చిత్రించిన రచయిత కృషిని మా పాఠకులు ఆదరించగలరని నమ్ముతున్నాము.

—సంపాదకుడు.

★ 'ఎక్స్‌రే కళ్లు' ★

...చేశారుట. తలంటుకొన్నాక వస్తువులన్నీ ...ద్వాలులో కట్టి వంటింట్లోకి వచ్చి బట్ట ...మార్చుకుని ఒక్కొక్కటీ పెట్టుకుంటూంటే ...న్నీ ఉన్నాయట గాని వజ్రపు ఉంగరం లేదుట.

"విధవ అశ్రద్ధ! వెతుకు చచ్చినట్టు!" ...ని విసుక్కున్నారు వరహారిగారు. అమ్మ, ...గ్గిరుండి రెండుసార్లు నీళ్ళగది కడిగిం...ంది. ఆ కాలువంతా వెతికేరు. కొబ్బరి ...చెట్టు మొదట్లో చూశారు. నీళ్ల కాగు, ...ంగాళం, బాల్చీ అన్నీ గాలించారు. ...జ్రపు ఉంగరం ఎక్కడా కనబడలేదు. ...ందరి కళ్ళూ అల్లంత దూరంలో అంట్లు ...తోముతున్న సీతాయి పైపడ్డాయి. 'ఇంకేం ...ని పనే అయిఉంటుంది.' అని నిశ్చ...యానికి వచ్చారు అందరూను.

"అలా ఒక్కసారి మనం ఏం చెప్పెయ్య...లమూ? సొమ్ముపోయినవాళ్లు పాపాన్ని ...దురని... ఒట్టి అనుమానాన్ని మనం ...లా నిర్ధారణ చెయ్యగలమూ?" అన్నారు ...కనకరాజుగారు. పిల్లలదగ్గర్నుంచి పెద్ద...వాళ్ళవరకూ అందరూ వెతుకుతూనే ...న్నారు. సుభద్రమ్మగారు చీర మార్చిన చోటా, వస్తువులు కడిగినచోటా పెట్టుకున్న చోటా అంతా వెతికేరు. ఉంగరం లేదు.

"నేను వస్తువులు తీసినప్పుడూ, కడిగినప్పుడూ కూడా సీతాయి ఉంది. తరవాత నీళ్ళగది కడిగిందీ అదే. దాని పనే మరేం సందేహంలేదు. గట్టిగా అడిగి చూడండి వదినా" అంది సుభద్రమ్మ అమ్మతో.

"ఎందుకు సీతాయ్ అక్కర్లేని అల్లరీ? కడుపు మాడిందీ, కళ్లుబడిందీ, ఏదో కక్కూర్తి పడ్డావు. చల్ల చల్లగా యిచ్చెయ్" సీతాయి పాచిచేతులు కడుక్కుని వణుకుతూ వచ్చింది.

"అదేటమ్మగోరూ, ఆకేల్లమట్టి ఉన్నానూ, పూసికపుల్ల ముట్టుకుని ఎరుగుదునా, మీరే యిట్టా అంటారేటమ్మగోరూ..."

"ఓసే, యింక ఆ వేషాలన్నీ కట్టిపెట్టు, ఇంట్లో నువ్వుతప్ప మరొకరు లేరు—మన యింట్లో వస్తువయితే ఫరవాలేదు. ఆవిడ పరాయిదీ, ఏదో చుట్టపుచూపుగా వచ్చింది. ఏం బాగుంటాయి ధనహానీ, లోకనిందా పనులూ? ఎక్కడ పెట్టేవు చెప్పు?"

"మీరేసిన ఒట్టమ్మగోరూ—నే నే పాపం ఎరగను - ఆ రెక్క డెట్టుకున్నానో యేటో!" సీతాయి కళ్ళమ్మట నీళ్లు తిరిగేయి.

"ఇవాళ లేచిన వేళ అలాంటిది వదినా! నేనేం చిన్నదాన్నా, చితకదాన్నా! ఇన్ని మాటలు పడవలసివస్తోంది" సుభద్రమ్మగారు వీధిలో నాన్నని ఉద్దేశించి అన్న మాటలు అవి. కనకరాజుగారి తత్వం ఒకటే. ఏదైనా వస్తువు పోయింది అనుకోండి. ఎందుకు జాగ్రత్తగా ఉన్నారు కారూ? చచ్చినట్టు అనుభవించండి... దీని మాట యిలా ఉంచి ఏదైనా జబ్బువచ్చినా ఆయన అంతే. ఎందుకు తెచ్చుకున్నారూ? భరించండి!

"ఆయన వాలకమే అంత. మీరూ కష్టపెట్టుకోకండి వదినా! ఎక్కడికి పోతుంది యింట్లో వస్తువ? ఇవాళ యిదయింది రేపు మరోటవుతుంది. సీతాయ్? ఇంక నువ్వు అల్లరిపడి మమ్మల్ని అల్లరిపెట్టకు. ఒకటి రెండూ కాదు అయిదొందల వస్తువ. నువ్వు అమ్ముకుంటే పదిరూపాయల కడుగుతారు. పద నే యిస్తా. యిచ్చెయ్."

సీతాయి కళ్లనీళ్లని ఎడంచేత్తో తుడుచుకుంది. వినయం, విశ్వాసం తప్ప మరొకటి

ఎరగని ఆమెమనస్సు తల్లడిల్లిపోయింది. అలా నిలబడిపోయింది.

"అయితే యివ్వనన్న మాట?"

"నేనా వస్తువుని కళ్లతోనైనా చూసెరగ నమ్మగోరూ!"

"నీకు మంచిమాటలతో లాభంలేదు. వస్తువు నీదగ్గిర్నుంచి ఎలా తెచ్చుకోవాలో మాకు తెలుసు. పద పోలీసు స్టేషనుకి."

"అమ్మో, అమ్మో!" సీతాయి వెక్కి వెక్కి ఏడ్చింది. రెండుచేతులూ తలమీద పెట్టుకుని నారింజచెట్టు కింద, అంట్లగిన్నెల ప్రక్క, కూలబడింది.

* * *

రాఘవులు హఠాత్తుగా లేచి కూర్చున్నాడు. సీతాయి తల యిసకలో పడింది. వాడి గుండె గట్టిగా కొట్టుకోడం, పెదవులు వణకడం అది స్పష్టంగా చూసింది 'అయ్యో తనగురించే కదా మావ యింతబాధ పడుతున్నాడూ' అని ఊరుకోవచ్చునా? ఊహుఁ అలా చెయ్యలేదు. ఇసకపడిన ఆ చింపిరితలను గోక్కుంటూ మళ్లీ నవ్వింది. వెన్నెల్లో దానిపళ్లు మిలమిలా మెరిశాయి. ఆనవ్వు ఒక్కనోట్లోంచే రాలేదు. దాని పెదవులు, కళ్లు, ... దాని హృదయం ... అన్నీ నవ్వేయి.

"ఓసి నీసిగ్గు సిరగా! నీసిగ తరగా! ఏటే, గుండెలమీద కుంపటుంచుకుని నీకు నవ్వెలా వస్తోందే?...ని...న్ను"

"అదిగదే తమాసా. సెప్తాను యినుకో మరి." సీతాయి కథ పూర్తిచేసింది.

* * *

"ఇవాళ భోజనాలూ, బొట్లూ లేవా ఏమిటి? పదండి ఫోంచేసి మాట్లాడుకుందాం" అమ్మ తొందర పెట్టింది. అక్కయ్య పిల్లలు అంతకుముందే తినేశారు. మొగాళ్లు భోజనానికొచ్చారు ఫోంచేస్తూ కనకరాజు గారన్నారు:

"ఆశీల్లబట్టి చేస్తోంది ఇల్లు - ముసిల్దయిన మా అమ్మకీ దానికీ వదిలేసి మేమంతా పెళ్లిళ్లకి సహా వచ్చేసేవాళ్లం .. అలాంటిది అది తీసిందంటే ఆశ్చర్యంగా నే ఉంది"

"ఈయన యిలాగే అంటారు. ఈయన వల్ల ఏపనీ అవదు. మీరు తగిన ప్రయత్నం చేయించండి అన్నయ్యగారూ!" అంది తలుపుచాటునుంచి అమ్మ

"అలాగే అలాగే చేయించండి ప్రయత్నాలు, నాకేం? వెనక యిలాంటి ఆధారం లేని అనుమానపుకేసుల్లో పెద్దపెద్ద పోలీసు ఆఫీసర్లే డిస్మిస్ అయ్యేరు"

కాస్సేపు ఎవరూ మాట్లాడలేదు. నాన్న ఫోంచేసి వెళ్లిపోయారు.

"ఇలాంటివి పోలీసులకి అప్పజెప్పకుండా యుక్తిగా పరిష్కరించడం మంచిది. ఇలారా సుభద్రా? అసలు నీవు వస్తువ ఎక్కడ వదిలేసినట్టుంది, ఏమిటే, సరిగ్గా చెప్పు."

ఆవిడ భర్త ఎదురుగుండా వచ్చి అంతా మళ్ళీ చెప్పింది:

"చూడండీ, నేను బాల్చీలోంచి వస్తువులన్నీ తీశానని అనుకున్నాను. ఉంగరం అందులోనే మరిచిపోయానని నా నమ్మకం. అది సీతాయిచేతిలోనే పడింది"

"సందేహంలేదు" అని కలిపింది అమ్మ.

"తీసిన ఉంగరం ఏంచేసిందంటారూ?"

"దానిదగ్గిర బాగా వెతికేం. లేదు మరి."

"అదేమిటి వదినా, సత్తెకాలం మాటలాడతారూ? 'ఇంత చెరువుంది, నీటికి కరువా?' అని యింత పెరట్లో అదెక్కడ పాతిపెట్టిందో ఎవరు చెప్పగలరూ?"

హఠాత్తుగా వంటింట్లోంచి మామ్మ యివతలికొచ్చింది.

"సుభద్ర నీళ్లోసుకు వెళ్లింతరవాత అది నీళ్లగది యివతలకి రాలేదు. నేను చూశా"

"మీరెక్కడ చూశారూ?"

"సుభద్ర నీళ్లోసుకుని యివతలకి వస్తూంటే నేను మడిగట్టుకుందామని నూతి దగ్గిరకి వెళ్లేను. ఆ తరవాతే సీతాయి నీళ్లగది కడగడానికి వెళ్ళింది. అది యింకా కడుగుతూనే ఉంది. వస్తువు పోయినట్టు సుభద్ర యివతలకి రానేవచ్చింది. వెంటనే దానిదగ్గర చూడనే చూశాం. అది యివతలకొచ్చి పాతిపెట్టడానికి టైమేదీ?'

సీతాయి ఉంగరం తీసిందా లేదా? తీస్తే ఎక్కడ పెట్టింది, ఏం చేసింది?

"మరోసారి ఉంగరం ఉందో లేదో వెతుక్కోండి - నే ఏమయిందో చెప్పేస్తాను" మళ్లీ మళ్లీ తెగవెతికారు. ఇల్లంతా కడిగించారు. ఎక్కడా ఉంగరంలేదు

"పాడ్దొక్కి పోనాది, మా మావ నాకోసం నూస్తాఉంటాడు. నన్నొదిలెయ్యండి అమ్మగారూ!" పెరట్లోంచి సీతాయి కేకేసింది.

"చూశారా ఎలా తొందరపడుతోందో? సందేహం లేదు - ఇదే" అన్నాడాయన.

"ఏం చేసిందీ?"

"మింగేసింది!" అందరి ఆశ్చర్యానికి అంతులేకపోయింది. గొప్ప విజయం సాధించినట్టు నవ్యసత్యం కనిపెట్టినట్టు నరహరిగారు మొదలు పెట్టేరు.

"మునపటి కాలమా యిది? కమ్యూనిష్టు కాలం! పనివాళ్లకున్న తెలివితేటలు యజమానులకు లేవు. అలా ఉందిగాని, అమ్మా, సీతాయి తక్కువదా?"

"వజ్రంగదా, మింగుతే చావదూ?"

"అంతమటుకు దానికేం తెలుసూ? అయినా వజ్రం వేరేలేదుగా? ఎలాగో మింగింది. అలా పోతేవీ బాధాలేదనుకుందీ!"

"సరే, అది మింగిందే అనుకోండి - మనమేం చెయ్యగలమూ?"

"ఇక్కడే మొగాళ్ళకీ ఆడాళ్లకీ తేడా.. కాదు.. కాదు... తెలివైనవాళ్లకీ లేని వాళ్లకీ తేడా...చెప్పుకోండి చూద్దాం ఏంచెయ్యగలమో!"

ఎవ్వరూ మాట్లాడలేదు. నరహరిగారు ఏంచెయ్యాలో చెప్పేరు.

అయిదువందల వస్తువు. కొద్ది శ్రమా, కాస్త ఖర్చూ అయినా తప్పదు. ఉంగరం దొరకడం కావలసింది.

ఇంక చెప్పవలసింది ఏముందీ? బలవంతాన సీతాయిని బండి ఎక్కించారు. మరో మనిషి సాయంతో - నరహరిగారు సీతాయితో విశాఖపట్నం చేరుకున్నారు. తిన్నగా హాస్పిటలు చేరుకుని 'ఎక్స్‌రే' వార్డుకి వెళ్లేరు. ఆయనికి కాస్త పరిచయమున్న డాక్టర్ని పట్టుకున్నారు.

"మునపట్లా మాకూ 'ఫ్రీ'గా కుదరడం లేదండీ! సొమ్ము చెల్లించాలి" అన్నాడాయన. నరహరిగారికి సుభద్రమీద చెప్పలేనంత కోపంవచ్చింది. వెధవ అశ్రద్ధలు! బోలెడంత ఖర్చూ, అనవసరంగా శ్రమా!

"ఏమిటండీ జబ్బు? ఎక్కడ ట్రేస్ చెయ్యాలీ?"

"అది తెలీకే గదండీ యిక్కడికి తీసుకొస్తా? అన్నవాహిక అంతా గాలించండి బాబూ! దానికి తగిన సొమ్ము నే నిస్తా... ఆ చేత్తో గుండెలుకూడా చూడండి. ఎక్కడికి పోయిందో ఏం చెప్పగలమూ-ఆలోపల అడవితీగల్లా అల్లుకుపోయి ఉంటాయంటారు?" అన్నారు నరహరిగారు. డాక్టరు నవ్వుతూ అన్నాడు!

"ఇంచుమించు ధరో ఎక్సురే అందురూ! పాతిక రూపాయలు చెల్లించండి."

నరహరిగారు - వస్తువు మరోచోట కాణీ చవకఅంటే మైళ్ళకొద్దీ కాలినడక నడిచే నరహరిగారు - భార్యని కపిస్తూ ఎదురుగుండా నిలబడిన సీతాయిని చూపులతో దహిస్తూ - పాతికాతీసి వైద్యుడిచేతిలో పెట్టేరు

సీతాయి సంగతి గ్రహించేసింది. ఫోటో తీస్తే కడుపులో ఏముందో కూడా డాక్టరు చెప్పగలరని ఆమె ఓసారి వింది. 'తను ఉంగరం తిన్నానని' మాట వినగానే ఆమెకు చెప్పలేనంత నవ్వు వచ్చింది. ఈ నవ్వులో ఆమెకు దగ్గువచ్చింది ఆమెకు తన దగ్గుసంగతీ, డాక్టరు చలపతి పలుకో జ్ఞాపకం వచ్చేయి.

ఇద్దరు నర్సులు ఆమెను బల్లమీద పడుకో పెట్టేరు, ఒకమూల గదిలోకి తీసుకెళ్ళి.

నిష్కామకర్మ

శాంతి కృష్ణమూర్తి

రైల్లో ఎక్కి బెడ్డింగ్ పర్చాడు, మూడో తరగతి ప్రయాణీకులకు రైల్వేవారు చేసే సదుపాయాలు చాల వున్నట్టు – కమలాకర్.

కొద్దిసేపట్లో నే పెట్టెనిండింది 'టకప్'లో వున్న మరో పెద్దమనిషి రైలు కదిలేవేళ ఎక్కి కరుణాకర్‌ని ఈర్ష్యతో చూడసాగాడు. చేతిలో తోలుసంచీ యేదోవుంది

స్థలం చాలక నుంచున్న మరికొందరు పెద్దమనుష్యులు, కాళ్ళు పీకడంవల్లనో, తొల్లిస్తున్న హెచ్చుకేట్లబాధవల్లో, రైల్వేవాళ్లనీ, పడుకున్నవాళ్లనీ, విధినీ అందర్నీ నిందించసాగారు

"మిస్టర్! కొంచెం పక్కనకూచోవచ్చా!" అన్నాడు ఆ ఆగంతుకుడు.

"నిరభ్యంతరంగా" అన్నాడు కరుణాకర్.

ఆయన చేటంత మొహంచేసుకుని, అక్కడ కూర్చొని, "ఎందాక?" అన్నాడు.

"మదిర...మీరో?"

"వైజాగ్"

రైలు కదలడంతో జనం రొద కొంచెం తగ్గింది. సమయాంతరాలు సమంగా కలిగిన రైలుధ్వని వింతగా వీనులకు తోచసాగింది.

అంతవరకూ నుంచున్నవాళ్లంతా బెడింగ్‌లపైనా, పెట్టెలపైనా, తమకి తోచినచోట్ల కూచోసాగారు.

"మొన్న జనగామదగ్గర జరిగిన రైలు ప్రమాదంగురించి విన్నారా?" అన్నాడాయన.

కరుణాకర్ గుండె జలదరించింది. పైకి "వినకేం? విన్నాను. అప్పట్నించీ రైలు ప్రయాణమంటేనే అందరికీ హడలుగా వుంది" అన్నాడు.

"ఆరైల్లో నేనూ వున్నాను!"

కమలాకర్ ఆత్రుత ఎక్కువైంది.

"మీరా? ఎలా బతికారు?"

"అంతా దైవికం అనుకోండి. ఆ లేరులో 'చా' తాగడానికి వెళ్ళాను. రైలు కదిలింది. నా పెట్టెదాటిపోయింది. గత్యంతరం లేక చివరి బోగీలో ఎక్కాను, ఖాజీపేటలో సామాను తీసుకోవొచ్చని. కొంతసేపట్లో వర్షం భోరున కురవసాగింది. అన్ని కిటికీలు మూసేసుకున్నాం. రైలు ప్రకృతితో పోరాటం చేస్తూ ముందుకు మహావేగంతో సాగిపోతోంది చాలామంది పెట్టెలో నిద్రపోయారు కూడా. నేను ఏదో పత్రిక చదవసాగాను.

"ఉన్నట్టుండి ఆకస్మికంగా పిడుగులు పడినట్టు చప్పుడైంది. మా పెట్టె గట్టిగా కుదిపినట్టయి ఆగిపోయింది. దీపాలు ఆరిపోయాయి. అందరూ ఆ కుదుపుకి క్రింద పడ్డారు. బయట గాఢాంధకారం; భోరున వర్షం హోరున గాలి.

"పదిహేను నిమిషాలవరకూ ఎవరూ కోలుకోలేదు. సామానులు అవీ నెత్తిమీద పడినవాళ్ళు, తదితరులు గోలచెయ్యసాగారు.

"తెగించి నేను మరి కొంతమంది బయట పడ్డాం. ఏముంది సముద్రంలా ఎడతెగని ప్రవాహం. పాముల్లా మెరుపుల్లో మెరుస్తోన్న రైలుపట్టాలు. తక్కిన రైలు కనపడలేదు.

"తక్కిన విషయాలు పేపర్లలో చదివే వుంటారు మీరు. నాకు టీ తాగాలని తోచకపోయినా, నా పెట్టె దాటిపోకపోయినా, నా పేరు ఆ మృత జీవుల పట్టికలో చేరేదే."

ఆగాడు. కమలాకర్‌కి ఆ ఘోర దృశ్యమంతా కళ్లకు కట్టినట్టయింది. వొళ్లు జలదరించింది. కళ్లు చెమ్మగిల్లాయి.

"అదృష్టవంతులు!" అని మాత్రం అనగాడు.

బయట రైలు వేగంగా పోతోంది చలిగాలి రైలుతో యుద్ధంచేస్తూ, బలవంతంగా లోపలికి వీచసాగింది.

రైలు ప్రయాణీకులు ప్రాణాలన్నీ గుప్పిళ్ళల్లో పట్టుకుని వున్నారు

"ఇదంతా ఎందుకు చెప్పానో మీరు గ్రహించలేనట్టుంది" అన్నాడాయన.

కమలాకర్ "మీఅనుభవాన్ని చెప్పారు" అన్నాడు.

"దానితో పూర్తికాలేదు; నాఅనుభవం. చావవల్సినవాణ్ని బతికేన నేసంతోషంతో బాటు నిజంగా చచ్చివుంటే నా కుటుంబానికి దిక్కేది? అనేబాధకూడా పీడించసాగింది.

వెంటనే హనుమకొండలోవున్న ఓఇన్సూరెన్సుకంపెనీ ఆఫీసుకువెళ్ళి 20 వేల రూపాయలకు జీవితభీమా చేశాను. ఎందుకనుకున్నారు? నాకోసంకాదు? నా సంతతికోసం! నా భార్యకోసం! కంపెనీవాళ్ళు నా తెలివికి ఎంతో మెచ్చుకున్నారు. నన్ను తమకంపెనీ ఏజెంటుగా నియమించారు.

"ఆగండం గడిచిన నా స్వానుభవం అంతా ముందెట్టుకుని, మృత్యుగహ్వరం నుంచి బయటపడ్డ నేను మిమ్మల్నొకటే అడగదల్చుకున్నాను"

"ఏమిటది?"

"మీరు లైఫ్ ఇన్సూర్ చేశారా?"

"లేదు"

"అయితే వెంటనే చెయ్యండి నేను స్వార్థంకోసంకాదు చెప్పేది. అంతా నిష్కామకర్మే – భగవద్గీతలో చెప్పినట్టు. ఈరోజుల్లో జీవితాలు శాశ్వతంకావు. బయటికి వెళ్లినవాడు ఇంటికివచ్చేవరకూనమ్మకం లేదు. అందుకే నామాట వినండి"

కమలాకర్‌కి ఇప్పటికి కథ అర్థమైంది. వెంటనే రగ్గు కప్పుకుని నిద్ర నటించసాగాడు. ★

'ఎక్స్‌రే' కళ్లు

తెలివైన సీతాయి ఊరుకోలేదు!

'సూకారుగా, బాబుగార్ని! నానంటే సెప్ప అబిమానం. వద్దంటున్నా బలిమిని తీసుకొచ్చేరు. వయసుమీరి అసలు సంగతి యాదమరిచారు. నాకు గుండెల్లో జబ్బు వర్సమ్మలూ! దగ్గ విన్నారుగా?..."

రాఘవులు ఊరుకోలేదు. పకపక నవ్వుతూ దాని బుగ్గమీద ఒకటి చరిచి "పపస్ పెంకినాయాల! కానీ కర్చులేకుండా యిశాపట్నం ఎల్లొచ్చిసినావ్!"

"అంతేకాదు కొన్నాల్నుంచీ అనుకుంటున్నా. అక్కని సూల్లేదనీ. అదీ పిల్లలూ అక్కడే ఉన్నారు సూశా..."

"సరే అసలు సంగతి సెప్పు. సూశేమన్నారూ?"

"ఏటుంది గనక? మనబయమే...... వీల్లేదన్నారంట."

రాఘవులి బ్రమిాంచి కొండంత బరువు తగ్గింది. తన సీతాయికే జబ్బూలేదు! తన కింకేంబాధాలేదు! ఎంత అదృష్టం!

'మరి ఉంగర మేటయిందంట?'

"ఊర్నుంచిరాగానే సిన్నమ్మాయిగోరు సెప్పినారు. ఆ సుబద్రయమ్మ కొంగునే ఉండదంట. ఆ సీరమూర్చేసి అడలిపోనారంట!"

సీతాయి కిలకిల నవ్వింది. రాఘవులు పకపక నవ్వేడు. ఇద్దరూ కలసి గట్టిగా... సూట్టిగా నవ్వేరు! ★